NARAYANA SPECIALITY HOSPITAL

# వైద్య నారాయణం



ఆరోగ్య సమాచార స్రవంతి / చీఫ్ పేట్రన్ డా॥ పి. సింధూర / సంపుటి : 08 / సంచిక : 11 / జూన్ - 2021 / అసోసియేట్ ఎడిటర్ : సి.హెచ్. భాస్కర్ రెడ్డి / వెల : అమూల్యం

## నారాయణ హాస్పిటల్ "మెడికల్ సూపరింటెండెంట్" గా డా॥ వి.వి. శేషమ్మ



డా॥ వి.వి. శేషమ్మ, M.D. (Psychiatry)
MEDICAL SUPERINTENDENT

నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ గా డా॥ వి.వి శేషమ్మ గారిని నియమిం చడం జరిగింది. సైకియాట్రి విభాగంలో 2000 సం॥ నుంచి 16 సంవత్సరాలపాటు వివిధ హెూదాలలో తిరుపతి రుయా హాస్పిటల్‌లో పనిచేసి సైకియాట్రి విభాగాధిపతిగా పదవీ విరమణ చేశారు. తరువాత 2016 వ సంవత్సరం నుంచి నారాయణ హాస్పిటల్‌లో సైకియాట్రి విభాగాధిపతిగా మానసిక స్థితి అంచనా వేయడంలో రోగులను మానసికంగా బలోపేతం చేయడంలో విశేష ప్రతిభను కనబరిచారు. నెల్లూరు జిల్లావాసి అయిన డా॥ వి.వి. శేషమ్మ గారు 1977వ సంవత్సరం నుంచి నారాయణ విద్యాసంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు అయిన డా॥ పొంగూరు నారాయణ గారికి సుపరిచితులు. జిల్లాలోని ఎందరో వైద్య ప్రముఖులకే కాకుండా, ఇతర ప్రాంతాలలోని వైద్య ప్రముఖులతో కూడా డా॥ వి.వి. శేషమ్మ గారికి సాన్నిహిత్యం ఉంది. డా॥ వి.వి శేషమ్మ గారికి నారాయణ మెడికల్ కళాశాలలోని సిబ్బంది మరియు యాజమాన్యం తరపున ధన్యవాదములు తెలియజేస్తున్నాం.

### అభివృద్ధికి కృషిచేస్తా...

**–డా॥ వి.వి. శేషమ్మ**

రాష్ట్రంలోనే అత్యంత ఆదరణ కలిగి, వైద్య సేవలలో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలు పాటిస్తూ, 26 స్పెషాలిటీ విభాగాలు, 1440 పడకలు కలిగిన నారాయణ హాస్పిటల్‌కి మెడికల్ సూపరింటెండెంట్ గా నన్ను నియమించినందుకు యాజమాన్యానికి ధన్యవాదములు హాస్పిటల్ మరింతగా అభివృద్ధి చెందేందుకు, సహచర సిబ్బంది సహకారంతో కృషి చేస్తానని తెలియజేస్తున్నాను.

### వైద్య వృత్తిపై మక్కువతో...

ప్రస్తుత మానవ జీవన శైలి ఎలా సాగుతుందో అందరికి తెలిసినదే... నిద్రలేచింది మొదలు... మరల పడుకొనే వరకూ ఒకటే పనివత్తిడి... ఆందోళన, డిప్రెషన్, భయం, అలసట ఇలా అన్ని తోడవడంతో ఒక విధమైన మానసిక క్రుంగుబాటుకు గురవుతున్నారు.

మనసులో తలెత్తే నెగిటివ్ ఆలోచనలే అనేక వ్యాధులకు మూలం. అవి రాకుండా వుండాలంటే ఆరోగ్యంగా జీవించే విధానంపై కొంతైనా అవగాహన కలిగి ఉండాలి.

**–డా॥ వి.వి. శేషమ్మ**

మానసిక వైద్య నిపుణులు డా॥ వి.వి. శేషమ్మ గారంటే అటు సమాజంలోను, ఇటు వైద్య రంగంలోనూ మంచి గుర్తింపు ఉంది. నెల్లూరు జిల్లాలో పుట్టిపెరిగిన ఆమె వృత్తిగా ఎంచుకున్న వైద్య రంగంలో విశేషంగా రాణించారు. సేవలందించే డాక్టర్ గానే కాక వైద్య కళాశాలలో బోధించే ప్రొఫెసర్‌గా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. ఎక్కువ భాగం వైద్య వృత్తిలోనే గడిపిన ఆమె పలు విభాగాలలో పనిచేసిన నేపద్యం ఉంది. అలాగే తన వైద్య సేవల ద్వారా ఎంతో మంది రోగులను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దిన చరిత్ర సొంతం చేసుకున్నారు. మానసిక వైద్య నిపుణురాలిగా సుదీర్ఘ విధి నిర్వహణ అనంతరం 2016వ సంవత్సరంలో పదవీ విరమణ చేశారు. తరువాత నారాయణ హాస్పిటల్... సైక్రియాట్రీ విభాగంలో హెడ్‌గా అవకాశం రావడంతో అందులో చేరిపోయారు.

మనోవేధనకు మందేలేదు... అనే నాటి మాట కొంతవరకు నిజమేనేమోకానీ వైద్యరంగంలో నేడు నెలకొన్న సాంకేతిక సదుపాయాలతో మానసిక వ్యాధిగ్రస్తులను 90 శాతం కోలుకొనేలా... వారి ఆరోగ్యం మెరుగు పడేలా చికిత్సలు అందించవచ్చని అంటారామె. అయితే అందుకు డాక్టర్ పాత్ర ఎంత ముఖ్యమో...!! రోగి కుటుంబ సభ్యుల పాత్ర అంతే కీలకమని... అలాగే సమయానికి మందులు, క్రమంతప్పని ఆహార అలవాట్లు రోగి వెంటనే కోలుకొనేందుకు తోడ్పాటు అందిస్తాయని అంటారు.

## పసివాడి ప్రసవం ప్రమాదమే.. బాధ్యతగా బ్రతికించిన డాక్టర్లు...

## నారాయణ వైద్యుల మరో అద్భుత విజయం

- ఆరున్నర నెలల కాలంలోనే (నెలలు నిండకుండా) ప్రసవం
- కాన్పు సమయంలో శిశువు బరువు కేవలం 650 గ్రాములే
- ప్రత్యేక వైద్య చికిత్సల అనంతరం కుదుటపడిన ఆరోగ్యం.
- ఈ తరహాకేసులు మాకెప్పుడూ సవాలుగానే ఉంటాయి - వైద్యులు



డా॥ గోకుల్ కృష్ణన్
నియోనెటాలజిస్ట్
నారాయణ హాస్పిటల్

గర్భంలో నలభై వారాలు (10 నెలలు) పూర్తయిన తరువాత పుడుతున్న బిడ్డలే ఎన్నో అనారోగ్య సమస్యలతో పుడుతున్న నేడు, కేవలం 25 వారాల నాలుగు రోజులు (ఆరున్నర నెలలు) వయస్సులోనే ఈ భూమ్మీదకు వచ్చినపుడు ఆ బిడ్డ ఆరోగ్యపరిస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారి ఊహించుకోండి. మీ ఊహకు కూడా అందనంత ఎక్కువ ప్రమాదకర పరిస్థితిలో పుట్టిన ఆ బిడ్డ ప్రాణాన్ని కాపాడారు నారాయణ హాస్పిటల్ వైద్యులు.

సూళ్లూరుపేటకు చెందిన పూజ(26) కు తొలిసారిగా వచ్చిన గర్భం అబార్షన్ జరిగింది. రెండవసారి గర్భం దాల్చి 25 వారాలు వచ్చేసరికి పూజకు రక్తపోటు సమస్య తీవ్రం కావడంతో ఏమిచేయాలో అర్థంకాని పరిస్థితిలో ఆమె కుటుంబ సభ్యులు చాలా హాస్పిటల్స్ చుట్టూ తిరిగి, ప్రయోజనం లేక బంధువుల సలహామేరకు అత్యంత ప్రమాదకర పరిస్థితిలో నారాయణ హాస్పిటల్‌కు తీసుకురావడం జరిగింది.



నారాయణ హాస్పిటల్‌లోని గైనకాలజి వైద్య బృందం ఆమెకు అత్యవసరంగా పరీక్షలు నిర్వహించారు, తల్లికి, బి.పి, షుగర్, గతంలో అబార్షన్ అయిఉండడం వలన తల్లిని కాపాడాలంటే బిడ్డను తీసివేయాల్సిన పరిస్థితి. అయితే ఆ అర్ధరాత్రి సమయంలోనే కాన్పు నిర్వహించి, తల్లి, బిడ్డలను కాపాడారు. అయితే ఆ పుట్టిన బిడ్డకు 25 వారాల వయస్సు కావడంతో కేవలం 650 గ్రాముల బరువుతో పుట్టడం వలన అనేక అనారోగ్య సమస్యలు ఉండడం వలన పురిటిపిల్లల అత్యవసర చికిత్సా విభాగం వైద్య నిపుణులు డా॥ గోకుల్ కృష్ణన్ గారికి రెఫర్ చేయడం జరిగింది.

డా॥ గోకుల్ కృష్ణన్ గారు ఆ బిడ్డను పరీక్షించి, ఆ బిడ్డ స్వతహాగా శ్వాసతీసుకునే పరిస్థితిలో లేకపోవడంతో వెంటిలేటర్

మిగతా... 2వ పేజీలో

1వ పేజీ తరువాయి...

## నారాయణ వైద్యుల మరో అద్భుత విజయం

సహాయంతో శ్వాస అందించారు. అనంతరం మెరుగైన ఊపిరితిత్తుల పనితీరు కోసం మందుల ద్వారా చికిత్స అందించారు. స్పెషల్ గ్లూకోజ్ (టి.పి.ఎన్) ఇప్పించి, ట్యూబ్ ద్వారా తల్లిపాలు అందించి, ఇన్‌ఫెక్షన్ రాకుండా యాంటిబయాటిక్స్ వాడి, బిడ్డ స్వంతంగా శ్వాసతీసుకునేందుకు Caffiene అనే మందును నరాల ద్వారా అందించి, బిడ్డ శ్వాసతీసుకునేలా చేశారు. బిడ్డను వెంటిలేటర్ నుండి తీసి సీపాప్ అనే పరికరం ద్వారా మరింత సులభంగా శ్వాస అందేలా ఏర్పాట్లు చేశారు. తరువాత కె.ఎమ్.సి (కంగారో మధర్ కేర్) అనగా




బిడ్డను తల్లి ఎదపైనే పడుకోబెట్టి, ఆ తల్లి ఒడి వెచ్చదనాన్ని బిడ్డకు అందించారు.

ఈ సందర్భంగా డా॥ గోకుల్ కృష్ణన్ గారు మాట్లాడుతూ సాధారణంగా నెలలు తక్కువగా పుట్టిన బిడ్డకు గుండెలో రంధ్రం ఉంటుంది. ఆ రంధ్రం వలన బిడ్డకు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఆయాసం పెరగడం, మిగతా అవయవాలకు రక్త సరఫరా సరిగా జరగక అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. శిసువులో ఏర్పడిన ఈసమస్యలకు ప్రత్యేక చికిత్స ద్వారా, ఆపరేషన్ అవసరం లేకుండా మందుల ద్వారానే చికిత్స చేసి ఆ గుండె రంధ్రం పూడేలా చేయడం జరిగింది. అలాగే నెలలు తక్కువతో పుట్టిన బిడ్డకు కంటిచూపు, వినికిడి సమస్య, మెదడు సంబంధిత సమస్యలు ఉండేందుకు అవకాశం ఉంటుంది. వీటన్నింటిని కూడా పరీక్షలు చేసి సాధారణంగా ఉన్నట్లు గుర్తించాము. ప్రస్తుతం బిడ్డ వెంటిలేటర్ సహాయం లేకుండా శ్వాసతీసుకుంటున్నాడు. తల్లిపాలు కూడా సొంతంగా తాగగల్గుతున్నాడు, 650 గ్రాముల అతి తక్కువ బరువుతో అత్యంత ప్రమాదకర పరిస్థితిలో పుట్టిన ఈ బిడ్డ ప్రాణాలను ఎలాగైనా కాపాడాలనే సంకల్పంతో, ఈ కేసును ఒక ఛాలెంజ్ గా తీసుకుని సుమారు రెండు నెలలు పాటు శ్రమించాం. ఈ రోజు బిడ్డ వయస్సు 56 రోజులు, బిడ్డ బరువును కూడా 1కేజి 400 గ్రాములకు పెంచాము. బిడ్డ కూడా ఇప్పుడు ఆరోగ్యంగా ఉన్నాడు. మెట్రోపాలిటన్ నగరాలలో ఈ చికిత్సకు సుమారు 30 లక్షల వరకు ఖర్చు అవుతుంది. అయితే మన రాష్ట్ర ప్రభుత్వం వారి డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఈ చికిత్సను పూర్తిగా ఉచితంగా అందించడం జరిగింది.

ఈ సందర్భంగా హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ వి.వి శేషమ్మ గారు మాట్లాడుతూ నారాయణ హాస్పిటల్‌లోని చిన్నపిల్లల వ్యాధుల చికిత్సా విభాగం అనుభవజ్ఞులైన వైద్య బృందంతో చాలా పటిష్టంగా ఉందని, అతి తక్కువ బరువుతో పుట్టిన బిడ్డను ఎంతో శ్రమించి కాపాడినందుకు డా॥ గోకుల్ కృష్ణన్ మరియు వారి బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

# కడుపులో 'గడ్డ' ఖచ్చితమైన 'శస్త్రచికిత్స'

నెల్లూరు నగరానికి చెందిన కె.బుడ్డమ్మ (47) అనే మహిళ కడుపులో గడ్డ ఉండడంతో నగరంలోని అనేక హాస్పిటల్స్‌ను సంప్రదించగా వ్యాధి నయం కాకపోవడంతో నారాయణ హాస్పిటల్‌కు రావడం జరిగింది. ఇక్కడి కాన్పులు మరియు గర్భకోశ వ్యాధుల చికిత్సా విభాగంలోని డా॥ సి. రమామణి గారిని సంప్రదించింది. డాక్టరు గారు ఆమెకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, కడుపులో ఒక గడ్డ ఉన్నట్లు నిర్ధారించి, ఆపరేషన్ చేయాలని వారి కుటుంబ సభ్యులకు తెలుపగా అందుకు ప్రత్యేకమైనదని, ఎందుకంటే ఆమెకు నిర్వహించిన పరీక్షలలో రక్త కణాలు, ప్లేట్‌లెట్స్ చాలా ఎక్కువగా ఉన్నాయని, ఇందువలన ఆపరేషన్ సమయంలో అధిక రక్తస్రావం అయ్యే అవకాశం ఉంటుందని, అలాగే ఆపరేషన్ తర్వాత కూడా రక్తం గడ్డ కట్టడం జరుగుతుందని అలా జరిగితే అనేక ఇతర ఇబ్బందులు కూడా వచ్చే అవకాశం ఉంటుందని, అందువలన ఆపరేషన్‌కు ముందే వీటన్నింటిని నియంత్రించి తగిన చికిత్స అందించి నందున ఎటువంటి ఇబ్బంది లేకుండా విజయవంతంగా ఆపరేషన్ పూర్తిచేయగలిగామని



డా॥ సి. రమామణి, M.D., D.G.O.
ప్రొఫెసర్
కాన్పులు మరియు గర్భకోశ వ్యాధుల చికిత్సా విభాగం
నారాయణ హాస్పిటల్





వారు అంగీకరించడంతో వెంటనే ఆపరేషన్ నిర్వహించి శస్త్రచికిత్సను విజయవంతం చేశారు.

అనంతరం డా॥ సి. రమామణి గారు మాట్లాడుతూ బుడ్డమ్మకు నిర్వహించిన ఆపరేషన్ తెలిపారు. ఆపరేషన్ అనంతరం తీసిన గడ్డను క్యాన్సర్ నిర్ధారణ పరీక్షకు పంపగా అది సాధారణ గడ్డగా తేలిందని అన్నారు.

ఈ సందర్భంగా హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ వి.వి శేషమ్మ గారు మాట్లాడుతూ నారాయణ హాస్పిటల్‌లోని కాన్పులు మరియు గర్భకోశ వ్యాధుల చికిత్సా విభాగంలో అనుభవజ్ఞులైన వైద్య బృందం ఉంది కాబట్టి ఇటువంటి క్లిష్టమైన ఆపరేషన్లను సునాయసంగా చేయగల్గుతున్నారని, అందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని అన్నారు.

## కొత్త బలగం...!

వివిధ ప్రాంతాలనుండి పలు ఆరోగ్య సమస్యలతో వచ్చు వ్యాధిగ్రస్తులకు వైద్య చికిత్సలందించి ఆరోగ్యంగా జీవించేలా... మానసికంగా ఎదిగేలా సంసిద్ధం చేసే నిపుణులైన వైద్య బృందం నారాయణ సొంతం. అదే సంకల్పబలంతో మరెన్నో పరిపుష్టమైన వైద్యసేవలు అందించేందుకు ఆరోగ్యవంతులుగా నిపిపేందుకు విచ్చేసిన వైద్య నిపుణులకు శుభాకాంక్షలు..



డా॥ కె. నాగేంద్రకుమార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
చిన్నపిల్లల వ్యాధుల చికిత్సా విభాగం



డా॥ తోటపల్లి షేక్ మహమ్మద్ ముస్తాఫా
సీనియర్ రెసిడెంట్
జనరల్ మెడిసిన్ విభాగం



డా॥ పార్లపల్లి తేజశ్వని
సీనియర్ రెసిడెంట్
కాన్పులు మరియు గర్భకోశ వ్యాధుల చికిత్సా విభాగం



డా॥ యశోవర్ధన్
అసిస్టెంట్ ప్రొఫెసర్
ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్ విభాగం



డా॥ వి. హర్షిత
సీనియర్ రెసిడెంట్
మానసిక వ్యాధుల చికిత్సా విభాగం



డా॥ పి. వెంకట ప్రవీణ్
ట్యూటర్
ఎమర్జెన్సీ మెడిసిన్



డా॥ వై. దివీషా
సీనియర్ రెసిడెంట్
కాన్పులు మరియు గర్భకోశ వ్యాధుల చికిత్సా విభాగం



డా॥ ఎన్. ప్రవీణ్ కుమార్
జూనియర్ రెసిడెంట్
చిన్నపిల్లల వ్యాధుల చికిత్సా విభాగం



డా॥ ఎ. సందీప్ కుమార్
సీనియర్ రెసిడెంట్
కీళ్లు మరియు ఎముకల వ్యాధుల చికిత్సా విభాగం



డా॥ కె. హరికృష్ణ రెడ్డి
అసోసియేట్ ప్రొఫెసర్
కీళ్లు మరియు ఎముకల వ్యాధుల చికిత్సా విభాగం

## పాఠకులకు... వైద్యనిపుణులకు విజ్ఞప్తి...!

నారాయణ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రచురింపబడుచున్న వైద్య నారాయణం ఆరోగ్య సమాచార స్రవంతి మాసపత్రికను ఆదరిస్తున్న పాఠక మహాశయులకు ధన్యవాదములు మా... మీ సమాచార స్రవంతి వృద్ధికి మీరందించే /తెలియజేసే సూచనలను సవినయంగా స్వీకరిస్తామని తెలుపుతూ... మీ సూచనలు సంక్షిప్తంగా దిగువ తెలిపిన ఫోన్ నెంబరుకు స్వయంగా

ఫోన్ మెసేజ్
వాట్స్‌యాప్ ఈ-మెయిల్
ల ద్వారా తెలియజేయగలరు

సి.హెచ్. భాస్కర్ రెడ్డి
అసోసియేట్ ఎడిటర్,
వైద్యనారాయణం
9490166200
cbhaskarreddy@narayanamedicalcollege.com

మలేరియా వ్యతిరేక మాసం సందర్భంగా

# దోమకాటు తెచ్చే మలేరియా ముప్పు





**దోమ పరిచయం అక్కరలేని ఒక కీటకం. ఇది సహజంగా మనుషులు మరియు జంతువులపై వాలి రక్తం పీల్చి జీవించే చిన్ని ప్రాణి. ప్రాణి చిన్నదైనా దాని వలన వ్యాప్తి చెందే రోగాలు మాత్రం అత్యంత ప్రమాదకరమైనవి. అందుకే దోమలు కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. దోమవలన రోగాల వ్యాప్తి ఎలా అంటే... దోమ శరీరంపై వాలి రక్తం పీల్చేసమయంలో మన శరీరంలోనికి కొన్ని రకాల క్రిములను విడుదల చేస్తుంది. ఆ క్రిముల వలన కొన్ని వ్యాధులు (మలెరియా, డెంగీ, చికెన్ గున్యా, మెదడువాపు వ్యాధి, టైఫాయిడ్) సంక్రమిస్తాయి. ఈ ముప్పు నుండి తప్పించుకోవాలంటే అవగాహన ఎంతో ముఖ్యం.**

మలేరియా, దోమల ద్వారా వ్యాపించే ఒక రోగం. మనిషి రక్తంలో పరాన్నజీవులు చేరినప్పుడు మలేరియా సోకుతుంది. పరాన్న జీవులు తమ ఆహారం కోసం తాము నివసిస్తున్న మనుషులపైనే ఆధారపడతాయి. మలేరియా ఏ విధంగా వస్తుందో కనిపెట్టినందుకుగాను ఫ్రెంచి రక్షణ వైద్యుడయిన "చార్లెస్ లూయీ ఆల్ఫోన్సె లావెరెన్"కు 1907లో నోబెల్ బహుమతి లభించింది.

మలేరియా పరాన్నజీవి యొక్క జీవిత చక్రము, అది దోమలలో మరియు మనుషులలో ఎలా మనుగడసాగిస్తుందో తెలిపినందుకు 1902లో రోనాల్డ్ రాన్‌కు నోబెల్ బహుమతి లభించింది. సర్ రోనాల్డ్ రాస్ మలేరియా పరాన్న జీవి జీవిత చక్రాన్ని సికింద్రాబాదు నగరంలో పరిశోధన చేస్తున్నపుడు కనుగొన్నాడు. ప్రపంచంలో ఏటా 500 మిలియన్ల జనాభా మలేరియా జ్వరాల బారినపడితే వారిలో 2.7 మిలియన్ల మంది మరణిస్తున్నారు. "ప్లాస్మోడియం" అనే ప్రోటోజోవా పరాన్నజీవి మలేరియా వ్యాధి కారకము. ప్రోటోజోవాలు ఏకకణ జీవులు. కానీ వీటి నిర్మాణము బ్యాక్టీరియా కంటే క్లిష్టమైనది. బ్యాక్టీరియా చాలా సులువయిన నిర్మాణము కలిగి ఉంటాయి. వివిధ ప్లాస్మోడియం స్పీసీస్లు మనుషులలో వివిధ రకాల మలేరియాలను కలుగజేస్తాయి.

ప్రపంచ ప్రజలు ఎదుర్కొంటున్న పెద్ద ప్రజారోగ్య సమస్య మలేరియా. 108 దేశాల్లో మలేరియా ఉంది. క్రీ.శ 2008లో మలేరియా వల్ల ప్రపంచ వ్యాప్తంగా 10 లక్షల మంది చనిపోయారు. వీరిలో ఎక్కువ మంది ఆఫ్రికా దేశాల్లోని చిన్నపిల్లలు, చిన్నపిల్లలలో జరిగే మరణాలలో 20 శాతం మలేరియా వల్లనే.

ప్రపంచ వ్యాప్తంగా మలేరియా వల్ల జరిగే మరణాలలో 85 శాతం ఆఫ్రికా దేశాల్లో వస్తున్నవి. ప్రపంచంలోని 50 శాతం ప్రజలు మలేరియా వచ్చే పరిస్థితులలో జీవిస్తున్నారు.

మన దేశంలో కీటక జనిత రోగ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ఏటా మలేరియా ఏ మాత్రం ఉంది అని తెలుసుకొనుటకు దేశ జనాభాలో 10 శాతం మందికి మలేరియా పరీక్షలు నిర్వహిస్తారు. వీరిలో దాదాపు 1.5 నుండి 2 మిలియన్ల ప్రజలలో మలేరియా క్రిమి ఉన్నట్లు తెలుస్తున్నది. మన దేశంలో ఒరిస్సా, జార్ఖండ్, చత్తీస్‌ఘడ్, మేఘాలయ, అస్సాం, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, త్రిపుర, ఆంధ్రప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో మలేరియా ఎక్కువగా ఉంది. మన దేశంలో 95 శాతం ప్రజలు మలేరియా వ్యాధికి గురయ్యే ప్రాంతాలలో నివసిస్తున్నారు. మన దేశంలో 80% మలేరియా కేసులలో 20% వరకు ఆదివాసీలు జీవించే అడవి, కొండ ప్రాంతాలలోనే ఎక్కువగా ఉంటున్నాయి.

## మలేరియా రాకుండా....

వర్షాకాలంతోపాటే దోమల బెడద తీవ్రమౌతుంది. నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో వృద్ధిచెందే ఇవి, తెచ్చిపెట్టే సమస్యలు అన్నీ ఇన్నీ కావు. ముఖ్యంగా దోమ కాటు మూలంగా ఎంతో మంది మలేరియా ముప్పును ఎదుర్కొంటున్నారు. అందుకే జూన్ నెలను 'మలేరియా వ్యతిరేక మాసం"గా పాటిస్తుంటారు. చలి, జ్వరం, రక్తహీనత వంటి లక్షణాలతో తీవ్రంగా వేధించే ఈ మలేరియా బారిన పడటం కన్నా రాకుండా చూసుకోవడమే ఉత్తమం. ఇందుకు కొన్ని జాగ్రత్తలు తీసుకోవటం మేలు. చేతులు, కాళ్లను కప్పి ఉంచేలా దుస్తులు ధరిస్తే దోమకాటు నుంచి కాపాడుకోవచ్చు. పడుకునేటప్పుడు తప్పనిసరిగా మంచం చుట్టూ దోమతెర వేసుకోవాలి, రిపెలెంట్లు, కాయిల్స్, క్రీములు, లోషన్లు వంటి వాటితోనూ దోమలు దగ్గరకి రాకుండా చూసుకోవచ్చు. దోమలు బయట నుంచి ఇంట్లోకి రాకుండా కిటికీలకు తప్పకుండా జాలీలు అమర్చుకోవాలి. సాధారణంగా నిల్వ ఉన్న నీటిలోనే దోమలు గుడ్లు పెడుతుంటాయి. అందువల్ల వీలైనంత వరకు నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో ఎక్కువసేపు నిలబడకుండా చూసుకోవాలి.



ఇంట్లోగానీ, వరండాల్లో గానీ వదిలేసిన కుండలు, గిన్నెల్లో నీరు లేకుండా చూసుకోవాలి. ఖాళీ పాత్రలను తప్పకుండా బోర్లించి ఉంచాలి. తాగునీటి పాత్రలపై ఎల్లప్పుడూ మూతపెట్టి ఉంచాలి. మలేరియా ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తే వైద్యుడిని సంప్రదించి అవసరమైతే యాంటి మలేరియా మందులు వేసుకోవాలి. ఇలాంటి చోట్లకు గర్భిణులు వెళ్లకపోవడమే మంచిది. ఎందుకంటే మలేరియా మూలంగా గర్భస్రావం, నెలలు నిండక ముందే కాన్పు కావడం, మృత శిశు జననం వంటి ముప్పులు పెరిగే అవకాశం ఉంది.




డా॥ ఎం. దొరసానమ్మ, M.D
అసోసియేట్ ప్రొఫెసర్
జనరల్‌మెడిసిన్ విభాగం
నారాయణ హాస్పిటల్

### మలేరియా వ్యాధి లక్షణాలు

- కీళ్ళనొప్పులు
- తల నొప్పి
- వాంతులు
- ఓపికలేకపోవడం
- రక్త హీనత (ఎర్రరక్తకణాల క్షీణత)
- దగ్గు, జలుబు, జ్వరం
- కాలేయం పెరగడం
- అతిగా చలిపుట్టడం
- అతిగా చెమట పట్టడం
- మగతగా అనిపించడం మొ॥

# సీవోపీడి... క్రమంగా మెదడుపై దాడి



దీర్ఘకాల ఊపిరితిత్తుల జబ్బు (క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్-సీవోపీడీ) గల వృద్ధులకు మేథోక్షీణత ముప్పు పెరుగుతున్నట్లు తాజా అధ్యయనంలో బయటపడింది. జ్ఞాపకశక్తి తగ్గకపోయినప్పటికీ వీరికి ఆలోచన సమస్యలు ముంచుకొస్తున్నట్టు వెల్లడైంది. ఏకాగ్రత తగ్గటం, సమయానికి తగ్గట్టు ఆలోచించకపోవడం, సమస్యలను పరిష్కరించలేకపోవటం వంటి సమస్యలను సీవోపీడీతో సంబంధం ఉంటున్నట్టు బయటపడిందని మేయోక్లినిక్‌కు చెందిన మైఖేల్ మీల్కే చెబుతున్నారు. సీవోపీడీ ఎంత ఎక్కువ కాలంగా ఉంటే ఆలోచన సంబంధ సమస్యల ముప్పూ అంత ఎక్కువగా ఉంటుండటం గమనార్హం. ఐదేళ్లు, అంతకన్నా ఎక్కువకాలం సీవోపీడీతో బాధపడుతున్న వృద్ధులకు ఆలోచన సమస్యల ముప్పు 2.5 రెట్లు పెరుగుతున్నట్టు అధ్యయనంలో బయటపడింది. సీవోపీడీని నివారించుకునే అవకాశం ఉన్నందున ఈ పరిశోధన ఫలితాలు మరింత ప్రాముఖ్యం సంతరించుకున్నాయి. ఎక్కువ కాలం మెదడు సమర్ధవంతంగా పనిచేసేలా కాపాడుకోవడానికి సీవోపీడీ బారినపడకుండా చూసుకోవటం మేలని, ఒకవేళ దీని బారినపడితే వెంటనే చికిత్స తీసుకోవాల్సిన అవసరముందని అవి సూచిస్తున్నాయి. సీవోపీడి బాధితుల్లో ఊపిరితిత్తుల్లోకి గాలి ప్రవాహం క్రమంగా తగ్గుతూ వస్తోంది. శ్వాసతీసుకోవడంలో ఇబ్బంది, పిల్లికూతలు, దగ్గు వంటి లక్షణాలు కనిపిస్తాయి. సీవోపీడీలో బ్రాంకైటిస్, ఎంఫసీమా ప్రధానమైన రకాలు. ఇవి రావటానికి ప్రధాన కారణం పొగతాగటం. సీవోపీడీ బాధితుల్లో ఆక్సిజన్, ఇతర వాయువుల మార్పిడి ప్రక్రియ మందగిస్తుంది. మెదడుకు తగినంత ఆక్సిజన్ అందకపోవడం మేథోక్షీణతకు దారితీస్తుండొచ్చని పరిశోధకులు అనుమానిస్తున్నారు. అందువల్ల వృద్ధుల్లో సీవోపీడీని నిర్లక్ష్యం చేయొద్దని మీల్కే సూచిస్తున్నారు.



డా॥ కె. కళ్యాణి
పల్మనాలజిస్ట్
శ్వాసకోశ వ్యాధుల చికిత్సా విభాగం
నారాయణ హాస్పిటల్

NARAYANA SPECIALITY HOSPITAL

# వైద్య నారాయణం



ఆరోగ్య సమాచార స్రవంతి / చీఫ్ పేట్రన్ డా॥ పి. సింధూర / సంపుటి : 08 / సంచిక : 12 / జూలై - 2021 / అసోసియేట్ ఎడిటర్ : సి.హెచ్. భాస్కర్ రెడ్డి / వెల : అమూల్యం



## గర్భం ధరించడానికి సిద్ధమైతే... ఈ వ్యాక్సిన్లు తప్పనిసరి...

**గర్భం ధరించడానికి సిద్ధమవుతున్న మహిళలు తాము ప్రెగ్నెన్సీని ప్లాన్ చేసుకోగానే కొన్ని వ్యాక్సిన్లను విధిగా వేసుకోవాలి. అవి మీజల్స్, మంప్స్, రూబెల్లా, చికెన్‌పాక్స్ వ్యాక్సిన్లు. గర్భం దాల్చిన తరువాత ఈ వ్యాక్సిన్లు తీసుకోవడం గర్భవతికి ప్రమాదకరం. ఒకవేళ వ్యాధినిరోధకత అంతగా లేని గర్భవతికి ఈ ఇన్ఫెక్షన్లు సోకితే అది చాలా ప్రమాదకరంగా పరిణమించేందుకు అవకాశాలు ఎక్కువ. కాబట్టి వీటిని ప్రెగ్నెన్సీ ప్లాన్ చేసుకున్నప్పుడు, ఇంకా గర్భం దాల్చకముందే తీసుకోవడం మేలు.**



డా॥ వి. సీతాలక్ష్మి
ప్రొఫెసర్
కాన్పులు మరియు గర్భకోశవ్యాధుల చికిత్సా విభాగం
నారాయణ హాస్పిటల్

### మీజల్స్, మంప్స్, రూబెల్లా (ఎమ్ ఎమ్ ఆర్) :

ఈ వ్యాక్సిన్ చిన్నప్పుడే రోటీన్ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా తీసుకున్నారా లేదా అనే సందేహం ఉంటే మీ డాక్టరుతో చెప్పాలి. అప్పుడు వారు ఒక రక్తపరీక్ష ద్వారా మీరు ఎమ్ఎమ్ఆర్ వ్యాక్సిన్ తీసుకుని ఉన్నారా లేదా అన్నది నిర్ధారణ చేస్తారు. దాన్ని బట్టి అవసరమైతే ఆ వ్యాక్సిన్ ఇస్తారు. ఎమ్ఎమ్ఆర్ వ్యాక్సిన్ తీసుకోని మహిళలు గర్భందాల్చాక అర్లీ ప్రెగ్నెన్సీ సమయంలో గనుక ఆ వ్యాధులు సోకితే గర్భస్రావం అయ్యే అవకాశం ఉంది. ఇక రూబెల్లా వైరస్ గనుక అర్లీ ప్రెగ్నెన్సీ సమయంలో సోకితే అది బిడ్డలో పుట్టుకతోనే వచ్చే తీవ్రమైన వ్యాధులకు కారణమవుతుంది. రూబెల్లా వైరస్ సోకడం వలన పుట్టిన బిడ్డలకు వినికిడి సమస్యలు, కళ్లు, గుండె, మెదడు సమస్యలు వంటివి వచ్చేందుకు అవకాశాలు ఎక్కువ.

### వారిసెల్లా (చికెన్‌పాక్స్) వైరస్ :

ఇది గర్భవతికి సోకడం వలన (ముఖ్యంగా అర్లీ ప్రెగ్నెన్సీలో) బిడ్డలో పుట్టుకతోనే ఎన్నో సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఒక చిన్న రక్తపరీక్ష ద్వారా గర్భిణి గతంలోనే చికెన్‌పాక్స్ వ్యాక్సిన్ తీసుకుని ఉన్నారో లేదో తెలుసుకునే అవకాశం ఉంది. కాబట్టి గర్భం ధరించాలనుకునేవారు ప్రెగ్నెన్సీ ప్లాన్ చేసుకునే ముందరే ఈ పరీక్ష చేయించుకుని, ఒక వేళ చికిన్‌పాక్స్ వ్యాక్సిన్ తీసుకుని ఉండకపోతే గర్భందాల్చడానికి నెలరోజుల ముందే దాన్ని తీసుకోవడం మేలు.

### హ్యూమన్ పాపిలోమా వైరస్ :

హెచ్‌పీవి అని సంక్షిప్తంగా పిలిచే ఈ వైరస్‌కు సంబంధించిన వ్యాక్సిన్‌ను అమ్మాయిలు తమ తొమ్మిదో ఏట నుంచి 26ఏళ్ల వయసు మధ్యలో ఎప్పుడైనా తీసుకోవచ్చు. అయితే గర్భందాల్చక ముందే దీన్ని తీసుకోవాలి.

### కొందరు గర్భవతులు నిర్దిష్టంగా వాడాల్సిన వ్యాక్సిన్లు :

కొంతమంది గర్భవతులకు కొన్ని అంశాల నుంచి ఎక్కువ ప్రమాదం (హైరిస్క్) ఉంటుంది. ముఖ్యంగా వృత్తిపరంగా దూరప్రయాణాలు చేయాల్సినవారు ఈ గ్రూపునకు చెందుతారు. ఇలాంటి వారి పరిస్థితికి అనుగుణంగా మరికొన్ని అదనపు వ్యాక్సిన్లు తీసుకోవాల్సి ఉంటుంది. అవి హెపటైటిస్-బి వ్యాక్సిన్, న్యూమోకాకస్ వ్యాక్సిన్, ఎల్లోఫీవర్ వ్యాక్సిన్.

### ఇతర ఇమ్యునైజేషన్ ప్రక్రియలు :

పైన పేర్కొన్న వ్యాక్సిన్లతోపాటు పరిస్థితులనుబట్టి, వారి వ్యక్తిగత వ్యవహారాలను బట్టి మరికొన్ని ఇతర వ్యాక్సిన్లను తీసుకోవడం కూడా అవసరం కావచ్చు.

****

---

నారాయణ
స్పెషాలిటీ హాస్పిటల్
చింతారెడ్డిపాళెం, నెల్లూరు

## గుండె భాష తెలిసిన డాక్టర్‌కి హార్దిక స్వాగతం



డా॥ కె. వికాస్
యం.డి (జనరల్ మెడిసిన్)
డి.యం(కార్డియాలజి) PGIMER

ప్రముఖ కార్పొరేట్ హాస్పిటల్స్ నందు గుండె వ్యాధి నిపుణునిగా సమర్థ వైద్యసేవలు అందించడం, సమస్యను గుర్తించడంలో నైపుణ్యంగల "డా॥ కె. వికాస్" గారి సేవలు ఇక నుండి నారాయణ హాస్పిటల్‌లో అందుబాటులో ఉంటాయి.

యాజమాన్యం & సిబ్బంది

---

నారాయణ
స్పెషాలిటీ హాస్పిటల్
చింతారెడ్డిపాళెం, నెల్లూరు

## సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్‌కి హార్దిక స్వాగతం



డా॥ వి. ద్వారకానాథ్ రెడ్డి
యం.యస్ (జనరల్ సర్జరీ), డి.యన్.బి (సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజి)
సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్

### ఉదరానికి ఉపశమనం - జీర్ణసంబంధిత వ్యాధులు ఇక దూరం

అత్యంత అధునాతనమైన ల్యాప్రోస్కోపిక్ శస్త్రచికిత్సలలో నిపుణులు, క్లిష్టమైన ఉదరకోశ వ్యాధులశస్త్రచికిత్సలను విజయవంతం చేసిన ఘనత, ఆపరేషన్‌కు ముందు, తరువాత రోగియొక్క జబ్బు పరిస్థితిని అంచనా వేయడంలో సమర్థత కలిగిన వైద్య నిపుణులు డా॥ వి. ద్వారకానాథ్ రెడ్డి గారి సేవలు ఇక నుండి నారాయణ హాస్పిటల్‌లో అందుబాటులో ఉంటాయి.

యాజమాన్యం & సిబ్బంది

## ముందుగానే స్పందించండి

ప్రశ్న - సమాధానం

## నా సమస్యకు పరిష్కారం వుందా..

**ప్ర : గుండె జబ్బు నివారణకు ముందస్తు జాగ్రత్తలేమిటి ?**


జ : చిన్నవయసులోనే గుండెపోటుకు గురైన వారసత్వ చరిత్ర ఉన్నవారు, ఎప్పటికప్పుడు కొలెస్ట్రాల్ పరీక్షలు చేయించుకుంటూ కొలెస్ట్రాల్‌ను నియంత్రించే చర్యలు చేపట్టాలి. కొలెస్ట్రాల్ పెరగడం అన్నది ఆ వ్యక్తి లావుగా ఉన్నాడా, సన్నగా ఉన్నాడా అన్నది ముఖ్యం కాదు. లావుగా ఉన్న వారిలో కొలెస్ట్రాల్ నార్మల్‌గానే ఉండవచ్చు. సన్నగా ఉన్నవారిలో చాలా ఎక్కువగాను ఉండవచ్చు. ఇవన్నీ రక్తపరీక్షలలో తేలవలసిందే తప్ప శరీరం బరువు ఆధారంగా మాత్రం కాదు. కాకపోతే లావుగా ఉన్నవారిలో కాస్త ఎక్కువ మందిలో ఈ సమస్య ఉండవచ్చు. కుటుంబ చరిత్ర ఉన్న వారు చిన్నవయసు నుంచే కొలెస్ట్రాల్ పరీక్షలు చేయించుకుంటూ ఉండడం చాలా ముఖ్యం. తీవ్రతను అనుసరించి ఆహార నియమాలు పాటించడం, కొన్ని మందులు వేసుకోవడం ద్వారా గానీ కొలెస్ట్రాల్‌ను నియంత్రణలో ఉంచవచ్చు. అలాగే గుండెపోటు రావడానికి మధుమేహం ఒక ప్రధాన కారణం అందుకే ఆ వ్యాధి ఉన్నవారు మధుమేహంను నియంత్రణలో ఉంచుకోవడం తప్పనిసరి. రోజూ మందులు క్రమంతప్పకుండా వాడుతూ కనీసం ప్రతి మూడు మాసాలకు ఒకసారి డాక్టరును సంప్రదిస్తూ ఉంటే ఈ సమస్య నుంచి సురక్షితంగా బయటపడవచ్చు.




డా॥ వికాస్
ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్
గుండెవ్యాధుల చికిత్సా విభాగం
నారాయణ హాస్పిటల్


**ప్ర : గుండెపోటు స్త్రీల కంటే పురుషులలోనే అధికంగా వస్తుంది ఎందువలన ?**

జ : నిజానికి పురుషులతో పోలిస్తే స్త్రీలలో గుండెపోటు తక్కువే అయితే మధ్య వయసు వచ్చాక పురుషులతో సమానంగానే వీరు గుండెపోట్లకు గురవుతారు. సహజంగా స్త్రీలలో ఉండే ఈస్ట్రోజన్, ప్రొజెస్టిరాన్ హార్మోన్ల వల్ల రక్తనాళాల్లో కొలెస్ట్రాల్ నిలిచిపోవడం అన్నది చాలా తక్కువ. కాకపోతే మెనోపాజ్ తరువాత మాత్రం పరిస్థితి మారిపోతుంది. దీనికితోడు గర్భాశయాన్నీ, అండాశయాన్నీ కూడా తొలగించిన వారిలో పురుషులకు సమానంగానే గుండెపోటు వస్తుంది. అలా అని ఆ హార్మోన్ సప్లిమెంట్‌లు ఇవ్వడం ద్వారా ఈ స్థితిని అరికట్టలేం. గుండె రక్తనాళాల్లో కొలెస్ట్రాల్ పేరుకుపోవడం వలన రక్తనాళం మూసుకుపోయి గుండె కండరానికి అవసరమైన రక్తం అందదు. ఈ పేరుకుపోవడం అన్నది నిదానంగా జరిగితే ఆ లక్షణాలు కూడా అంతే నిదానంగా కనబడతాయి.



**ప్ర : గుండె స్పందన హెచ్చు తగ్గుల వలన ఎటువంటి ప్రభావాలుంటాయి. అందుకు చికిత్స ఏమిటి ?**

జ : గుండె స్పందన తగ్గినపుడు రక్తసరఫరా తగ్గడం వలన మెదడుకు తగినంత రక్తం సరఫరా కాదు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా ఉంటుంది. నాడి చాలా నెమ్మదిగా కొట్టుకుంటుంది. అలాగే గుండె స్పందన పెరగడం వలన గుండె దడ వస్తుంది. స్పృహతప్పడం జరుగుతుంది. తల తిరిగినట్లు అనిపిస్తుంది. గుండె వేగం తగ్గినపుడు ఛాతి పైభాగంలో చర్మం కింద "పేస్‌మేకర్" అమర్చి గుండె వేగాన్ని సరిదిద్దుతారు. గుండె వేగం పెరిగినపుడు బీటా బ్లాకర్స్ గుండె లయలను క్రమబద్ధీకరించే మందులు ఇస్తారు.

**ప్ర : గుండె లయ తప్పకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు ఏమిటి ?**

జ : మధుమేహాన్ని నియంత్రణలో ఉంచుకోవాలి, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి, బరువు పెరగకుండా చూసుకోవాలి, రక్తపోటును అదుపులో పెట్టుకోవాలి, కొలెస్ట్రాల్ పెరగకుండా చూసుకోవాలి, సమతుల్య ఆహారం తీసుకోవాలి, పొగతాగడం మానివేయాలి, సరైన జీవన శైలిని అలవర్చుకోవాలి, అదనపు అలవాట్లను మార్చుకోవాలి.

**ప్ర : నా వయస్సు 39 ఏళ్లు నాకు మూత్ర విసర్జన సమయంలో మంట అనిపిస్తుంది. తరచూ జ్వరం కూడా వస్తోంది. గైనకాలజిస్ట్‌ను సంప్రదించి మందులు వాడితే తగ్గిపోతుంది. మళ్లీ నెలలోపే జ్వరం, మూత్రంలో మంట కనిపిస్తున్నాయి. దీని నుంచి బయటపడడం ఎలాగో చెప్పండి.**

*– సంధ్యారాణి, గూడూరు.*

జ : మీరు తెలిపిన వివరాలను బట్టి మీరు రికరెంట్ యూరినరీ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్నట్లు అనిపిస్తోంది. ఇలా మీలో మాటిమాటికీ ఈ సమస్య తలెత్తడానికి కారణాలేమిటన్నది ముందుగా తెలుసుకోవాలి, మీకు డయాబెటిక్ ఉందో, లేదో రాయలేదు. ఒకవేళ డయాబెటిస్ ఉన్నట్లయితే తరచూ ఇలా ఇన్ఫెక్షన్ రావడానికి అవకాశం ఉంది. ఎందుకైనా మంచిది ముందుగా మీరు ఒకసారి షుగర్ టెస్ట్ చేయించండి. అలాగే అల్ట్రాసౌండ్ స్కానింగ్ కూడా చేయించి, మూత్రపిండాలలో రాళ్లుగానీ, మూత్రనాళాలలో వాపు గానీ లేవని నిర్ధారణ చేసుకోవాలి. ఒక్కోసారి మీరు మీ డాక్టరు సూచించిన యాంటీబయాటిక్ కోర్సు వాడాలి. మీరు మంచినీరు ఎక్కువగా తాగండి. మూత్రం వచ్చినట్లు అనిపించిన వెంటనే మూత్రవిసర్జనకు వెళ్లాలి.





డా॥ వేదమూర్తి రెడ్డి
యూరాలజిస్ట్
మూత్రకోశ మరియు మూత్రనాళ వ్యాధుల చికిత్సా విభాగం.
నారాయణ హాస్పిటల్


## ఇలా రెండోసారి కూడా రావచ్చా...

**ప్ర : నా వయస్సు 42 ఏళ్లు, నేను కార్పెంటర్‌గా పనిచేస్తున్నాను. నాకు మూడేళ్ల క్రితం కిడ్నీలో రాళ్ల సమస్యకి శస్త్రచికిత్స జరిగింది. ఇప్పుడు కొంత కాలం నుంచి మళ్లీ మంటగా ఉంటుందని డాక్టరు గారిని సంప్రదిస్తే మళ్లీ కిడ్నీలో రాళ్లు ఏర్పడ్డాయని చెప్పారు. అసలు ఇవి ఎందుకు ఏర్పడుతున్నాయి. నా ఈ సమస్యకి పూర్తి పరిష్కారం లభించే అవకాశం ఉందా ?**


**– పెంచలకుమార్, కోవూరు**

జ : మీరు ఆందోళన చెందకండి, మీ ఈ సమస్యకి చికిత్స ద్వారా పూర్తి పరిష్కారం లభించే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆధునిక ప్రపంచంలో కిడ్నీలో రాళ్లు అతి సాధారణ సమస్యగా మారుతోంది. మన శరీరంలో మూత్రపిండాలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయి. ఇవి రక్తాన్ని వడపోసి చెడు పదార్థాలను, అదనపు నీటిని మూత్రం ద్వారా బయటకు పంపించి శరీరంలోని లవణాల సమతుల్యతను కాపాడతాయి. కిడ్నీలో ఉత్పత్తి అయ్యే ఎరిత్రోపాయిటన్ వలన రక్తహీనత నుంచి కాపాడుతుంది. మూత్రంలో అధికంగా ఉండే లవణాలు స్ఫటిక రూపాన్ని దాల్చి ఘనస్థితికి చేరినప్పుడు కిడ్నీలో రాళ్లు ఏర్పడతాయి, మూత్రవ్యవస్థలో భాగం అయిన మూత్రపిండాలు, మూత్రకోశంలో ఎక్కువైనా రాళ్లు ఏర్పడే అవకాశం ఉంది. వీటన్నిటిని వాడుక భాషలో కిడ్నీలో రాళ్లు అని అంటుంటాం. చాలా మందిలో కిడ్నీలో రాళ్లు అనగానే పాలకూర, టొమాటో తినడం ద్వారా ఏర్పడతాయనే అపోహ ఉంటుంది. కానీ ఇవి ప్రేరేపకాలు మాత్రమే. అధిక మోతాదులో ఆక్సలేట్స్, కాల్షియం, యూరిక్ యాసిడ్, సిస్టిన్ వంటి కరగని పదార్థాలు మూత్రం ద్వారా విసర్జించడం వల్ల కిడ్నీలో రాళ్లు ఏర్పడతాయి. మూత్రకోశం ఇన్ఫెక్షన్లు, మూత్రమార్గంలో అడ్డంకులు ఏర్పడటం, హైపర్ పారా థైరాయిడిజం, హైపర్ కాల్సేమియా, చిన్నపేగు ఆపరేషన్లు, రేనల్ ట్యూబులార్ అసిడోసిస్, ఆస్ప్రిన్, అంటాసిడ్స్, విటమిన్-సి వంటి కొన్ని మందుల వల్ల కాల్షియం సప్లిమెంట్‌ల వలన, ఎక్కువసేపు ఒకే చోట కూర్చోని పనిచేయడం, శరీరంలోని విటమిన్-ఎ శాతం తగ్గడం, అధిక మోతాదులో సోడియం తీసుకోవడం, మంచి నీరు రోజుకి 1.5 లీటర్ల కంటే తక్కువ మోతాదులో సేవించడం వల్ల కిడ్నీలో రాళ్లు ఏర్పడటానికి కారణమవుతాయి. తగిన వైద్య చికిత్స తీసుకుంటే వీటిని మళ్లీ రాకుండా చేయవచ్చు.



## గాల్‌బ్లాడర్‌లో రాళ్లు ఉన్నాయా ?

మనం రోజూ తినే ఆహారాన్ని జీర్ణం చేయడంలో గాల్‌బ్లాడర్ కీలకమైన పాత్ర పోషిస్తుంది.




ఇందులో రాళ్లు ఏర్పడితే అవి పాంక్రియాటైటిస్‌కు దారితీసే అవకాశాలున్నాయి. అన్నవాహిక ద్వారా జీర్ణాశయంలోకి చేరిన ఆహారాన్ని అక్కడి జఠరసాలు, ఆమ్లాలతో కలిసి మరింత జీర్ణం చేస్తాయి. ఆ తర్వాత పూర్తిగా జీర్ణం కావడానికి వీలుగా జీర్ణాశయం కొద్దికొద్దిగా ఆహారాన్ని చిన్నపేగుల్లోకి వదులుతూ ఉంటుంది. కాలేయం నుంచి ప్రతి రోజూ దాదాపు 500 మి.లీ పైత్యరసాన్ని కాలేయం తయారుచేస్తుంది. కానీ గాల్‌బ్లాడర్‌లో కేవలం 20-40 మి.లీ రసం మాత్రమే నిల్వ ఉంటుంది. గాల్‌బ్లాడర్ ప్రమేయం లేకుండా కాలేయం నుంచి నేరుగా పైత్యరసం కొద్దికొద్ది మోతాదుల్లో చిన్నపేగుల్లోకి చేరుతుంది. ఆహార పదార్థాలు చిన్నపేగుల్లోకి రాగానే గాల్‌బ్లాడర్‌లో నిల్వ ఉన్న పైత్యరసం ఒక్కసారిగా చిన్న పేగుల్లోకి వస్తుంది. అయితే గాల్ బ్లాడర్‌లో రాళ్లు ఏర్పడిన వాళ్లలో దాదాపు 80శాతం మందిలో ఎలాంటి సమస్య ఉండదు. కానీ 20 శాతం మందిలో మాత్రమే ప్రమాద కరంగా పరిణమించే అవకాశాలు న్నాయి. కొందరిలో గాల్‌బ్లాడర్ ఇన్‌ఫెక్షన్స్ వచ్చే అవకాశాలుం టాయి. దాన్ని కొలిసిస్టిక్ అంటారు. గాల్‌బ్లాడర్ పనితీరు లోపం వలన ఎక్కువగా రాళ్లు ఏర్పడతాయి. రాళ్లను తొలగించి పిత్తాశయాన్ని అలాగే వదిలేస్తే రెండు నుంచి మూడేళ్లలో మళ్లీ రాళ్లు ఏర్పడతాయి. సాధారణంగా ల్యాప్రోస్కోపి ప్రక్రియ ద్వారా గాల్‌బ్లాడర్‌ను తొలగించవచ్చు. దీన్నే కొలిసిస్టెక్టమి అంటారు. గాల్‌బ్లాడర్‌తో పెద్దగా ప్రయోజన మేమి ఉండదు కాబట్టి దాన్ని తొల గించడంతోనూ నష్టమేమి ఉండదు.

జాగ్రత్తలు : కొవ్వులు, కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉండే ఆహారపదార్థాలు చాలా పరిమితంగా తీసుకోవాలి, బరువు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి, రోజూ తగినంత నీరు తాగాలి. ఈ జాగ్రత్తలు పాటిస్తే గాల్‌బ్లాడర్‌లో రాళ్లు ఏర్పడకుండా చాలావరకు నివారించవచ్చు.




డా॥ వి. ద్వారకానాథ్ రెడ్డి
సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్
ఉదరకోశ వ్యాధుల శస్త్రచికిత్సా విభాగం
నారాయణ హాస్పిటల్

NARAYANA SPECIALITY HOSPITAL
CHINTAREDDYPALEM - NELLORE

## రాయలసీమ, కోస్తాప్రజల 'సంజీవని'... మీ నారాయణ హాస్పిటల్ సేవలు పున: ప్రారంభం...

నారాయణ హాస్పిటల్ నందు
అన్ని రకములు
నాన్ కోవిడ్ వైద్యసేవలు
(అవుట్ పేషంట్/ఇన్ పేషంట్/
అత్యవసర సేవలు) అందుబాటులో...



వివరములకు మరియు అపాయింట్ మెంట్ల కొరకు
**Ph: 9640100555 / 7331170063**

ముఖ్య గమనిక

- ప్రతి ఒక్కరూ విధిగా మాస్కు ధరించాలి.
- తమ వెంట ఆధార్ కార్డ్ తప్పనిసరిగా తీసుకురాగలరు.
- ఇన్ పేషెంట్‌గా చేరిన వారికి ఒక్కరిని మాత్రమే సహాయకులుగా
- అనుమతించడం జరుగుతుంది.
- రోగుల సందర్శనార్థం ఎవ్వరినీ సందర్శకులుగా అనుమతించబడదు.

మెడికల్ సూపరింటెండెంట్


# వైద్య ఆచార్య



| | |
|---|---|
| పేరు | : **డా॥ మెండ్రెడ్డి ఆనంద రెడ్డి** |
| స్వస్థలం | : గుంటూరు |
| ఎంబీబీఎస్ | : గుంటూరు మెడికల్ కాలేజి, గుంటూరు (2000) |
| ఎం.డి. | : ఆంధ్ర మెడికల్ కాలేజి, విశాఖపట్నం (2009) |
| అవార్డులు | : 2011 ఉత్తమ పీజీ విద్యార్థి అవార్డు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా |
| అనుభవం | : అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్‌గా మొత్తం 12 సంవత్సరములు |
| ప్రస్తుతం | : నారాయణ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ లోని సైకియాట్రి విభాగంలో ప్రొఫెసర్ & హెచ్‌వోడి. |
| ఆసక్తి | : డీ-అడిక్షన్, కౌన్సిలింగ్ |
| ప్రచురణ | : పలు జాతీయ, అంతర్జాతీయ వైద్య పత్రికల్లో 10కి పైగా ప్రచురణలు |
| సభ్యత్వం | : IMA, IPS జీవితకాల సభ్యులు |
| హాబీలు | : ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనటం, నిద్రపోవడం |
| నినాదం | : "మానసిక ఒత్తిడి, ఈర్ష్య, అసూయలు లేని సమాజాన్ని తయారు చేయడానికి ప్రయత్నం" |


NAAC వారిచే ప్రతిష్టాత్మక గుర్తింపు పొందిన హాస్పిటల్

ప్రఖ్యాతి గాంచిన ఇన్సూరెన్స్ కంపెనీలచే క్యాష్‌లెస్ సదుపాయం

నారాయణ స్పెషాలిటి హాస్పిటల్
చింతారెడ్డిపాళెం, నెల్లూరు.
Ph : 0861- 2317963, 64, 2324111



ఆదునిక పద్ధతిలో, అనుభవజ్ఞులైన వైద్యులు, వివిధ విభాగాలలో పలు సమస్యలకు అంకితభావంతో అందించే నర్సింగ్ సేవలు మరియు ఇతర పారామెడికల్ సిబ్బంది సేవలు... ఇవే వ్యాధిగ్రస్తుని సత్వరం కోలుకునేలా చేస్తున్నాయి... నారాయణ హాస్పిటల్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయి...

## హాస్పిటల్‌లోని విభాగాలు

### సూపర్ స్పెషాలిటీలు

- గుండె సంబంధిత వ్యాధుల విభాగం
- గుండె శస్త్రచికిత్సల విభాగం
- మెదడు నరాల చికిత్సల విభాగం
- మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సల విభాగం
- కిడ్నీ వ్యాధుల విభాగం
- మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్సల విభాగం
- ఎండో క్రైనాలజి విభాగం
- ఉదరకోశ వ్యాధుల విభాగం
- ఉదరకోశ శస్త్రచికిత్సల విభాగం
- ప్లాస్టిక్ సర్జరి విభాగం
- నియోనెటాలజి విభాగం

### స్పెషాలిటీలు

- జనరల్ మెడిసిన్ విభాగం
- జనరల్ సర్జరీ విభాగం
- కీళ్ళు, ఎముకల విభాగం
- యాక్సిడెంట్ & ఎమర్జెన్సీ కేసుల విభాగం
- కాన్పులు మరియు గర్భకోశవ్యాధుల విభాగం
- చిన్నపిల్లల వ్యాధుల విభాగం
- కంటి వ్యాధుల విభాగం
- శ్వాసకోశవ్యాధుల విభాగం
- చెవి, ముక్కు, గొంతు వ్యాధుల విభాగం
- చర్మవ్యాధుల విభాగం
- మానసిక వ్యాధుల విభాగం
- దంత వ్యాధుల విభాగం
- రేడియాలజి విభాగం
- అనస్థీషియా విభాగం



పడకలు : 1,580 ప్రత్యేక విభాగాలు : 25
ఇంటెన్సివ్‌కేర్ పడకలు : 200 అపరేషన్ థియేటర్లు : 23
బ్లడ్ బ్యాంకు (NABB గుర్తింపు పొందిన), 24 గంటల ఎమర్జెన్సీ, ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు